# ప్రజాజ్యోతి

ఖమ్మం

ఆదివారం 25-2-2024 పేజీలు : 6




## రైల్వే పురోభివృద్ధి కి 'నామ' కృషి

- రైల్వే స్టేషన్లలో మౌళిక సదుపాయాల కల్పన
- నామ కృషితో ఆర్వోబీ, ఆర్యుబీ, రోడ్ అండర్ పాస్ ల నిర్మాణం
- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ఫిబ్రవరి 24 ప్రజాజ్యోతి**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే పురోభివృద్ధికి అహర్నిశలు చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు ఎంతో అభివృద్ధి సాధించామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు ప్రధాన మంత్రి ని, రైల్వే మంత్రులను, ఇతర కేంద్ర మంత్రులను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్యూబీ, అండర్ పాస్ ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ నెల 26న ప్రధాని ప్రారంభించే ముత్యాలగూడెం, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర-మోటమర్రి, ఎర్రుపాలెం - తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ల కోసం లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించి, రైల్వే మంత్రితో మాట్లాడి, మంజూరుకు కృషి చేయడం జరిగిందని నామ తెలిపారు. జిల్లాలో అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం, మధిర, ఎర్రుపాలెం, కొత్తగూడెం , మణుగూరు తదితర రైల్వే స్టేషన్ల పురోభివృద్ధికి కృషి చేసి, నిధులు మంజూరు చేయించి, మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం రైల్వే స్టేషన్ సర్వోతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం నాడు పార్లమెంట్ లో మాట్లాడడం తో పాటు 125 లేఖలు రాయడం జరిగిందని నామ గుర్తు చేశారు.

## క్రీడా పోటీలతో ఐకమత్యం

- పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- పీఎస్ఆర్ క్రికెట్ పోటీల సందర్శన

3



## ప్రభుత్వ భూమిలో హద్దులు, బోర్డు మాయం

బరితెగించిన అక్రమార్కులు





**ముదిగొండ ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం సమీపాన ముదిగొండ రెవిన్యూలో సర్వే నెంబర్ 49,50లో కబ్జాకి గురైన ఎకరం ప్రభుత్వ భూమిలో సర్వే చేసి ఈనెల 23న అధికారులు రాళ్లతో హద్దులు పెట్టి,బోర్డును ఏర్పాటు చేశారు. హద్దులు పెట్టిన రాళ్ళను,బోర్డును అక్రమార్కులు తొలగించారు. ఆప్రభుత్వ భూమిలో ఎకరం అక్రమణకు గురైన విషయము విధితమే. ప్రభుత్వ భూమిని అక్రమార్కులు దర్జాగా కబ్జా చేసి,కుంటలు లెక్క రిజిస్ట్రేషన్ చేయించుకుని విక్రయిస్తున్న విషయాన్ని పలు దినపత్రికలో పలుమార్లు వార్త కథనాలు ప్రచురించిన విషయము విధితమే. ఈవార్త కథనాలకు స్పందించిన రెవిన్యూ అధికారులు కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిలో హద్దులు పెట్టి,బోర్డును ఏర్పాటు చేశారు. అక్రమార్కులు బరితెగించి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారు. ముదిగొండలో అక్రమార్కుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ఒకపక్క దేవాలయ భూముల్లో దేవాదాయశాఖ అధికారులు హద్దులు పెట్టి బోర్డును ఏర్పాటు చేస్తే,అక్రమార్కులు వాటిని మాయం చేశారు. ఆసంఘటనలో చర్యలు లేవు. ముదిగొండలో ప్రభుత్వ అధికారుల అలసత్వాన్ని ఆసరా చేసుకుని,ప్రభుత్వ భూముల కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రభుత్వ భూముల్లో హద్దులు ఏర్పాటు చేసిన రాళ్లు బోర్డును తొలగించిన,భూమాఫియా,మాయ కేటుగాళ్లపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకొని దేవాలయ,ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామస్తులు కోరారు.

## లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కమ్యూనిస్టుల లక్ష్యం:తమ్మినేని

**దేశాన్ని ఫాసిస్ట్ హిందుత్వ దేశంగా మార్చేందుకు సంఘ్ పరివార్ బీజేపీ ప్రయత్నం**

**ముదిగొండ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి)**



దేశంలో లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణనిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండల పరిధిలోని కమలాపురం పంచాయితీ పరిధిలోని అయ్యగారి పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సీపీఎం సీనియర్ నాయకుడు బొజ్జా గాంధీ సంతాప సభ నూతనంగా ఏర్పాటు చేసిన బొజ్జా గాంధీ స్మారక స్థూపాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖా కార్యదర్శి కుక్కల కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఫాసిస్టు మనువాద బీజేపీ దేశంలో మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ది పొందుతుంది అన్నారు. హిందుత్వ భావజాలాన్ని ప్రజలో పెంచి దేశాన్ని కషాయకరణ చేసేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. దేశాన్ని విచిన్నకర శక్తులు ఐనా మోదీ అమిత్ షా ద్వయం నుండి రక్షించలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ కూటమి ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రతిపాదిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం కనుమరుగు అవుతున్నాయి అన్నారు రాష్ట్రంలోనికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు పిల్లిమొగ్గలు పడుతుందని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతీనేని సుదర్శన్ రావు . మాట్లాడుతూ బొజ్జా గాంధీ పార్టీలో చురుకైన కార్యకర్త అని ఆయన యుక్త వాయుసులో పేద ప్రజల బతుకులో వెలుగు నింపేందుకు కమలాపురం చుట్టూ ప్రజల గ్రామంలో దోపిడీ దొరతనలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు ,బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ ,జిల్లా నాయకులు బండి పద్మ ,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్ ,సీపీఎం మండల నాయకులు టీ యస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య ,మరీకంటి వెంకన్న, ఇటుకు నాగేశ్వరావు, మందరాపూ వెంకన్న యంద్రపల్లి రవి కుమా,ర్ కొలేటి ఉపేందర్, కందిమల్ల తిరుపతి, పయ్యావుల ప్రభావతి, గ్రామ నాయకులు కుక్కల రామచంద్రం, బొజ్జా వెంకన్న, గురీజాల వెంకన్న, బొజ్జా గాంధీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పై సన్నగిల్లుతున్న విశ్వాసం

- కుప్పకూలుతున్న ప్రజాస్వామిక వ్యవస్థలు
- ఆలస్యమవుతున్న తీర్పులు కొత్త న్యాయస్థానాల ఏర్పాటు - అవినీతి లేని సమాజం కోసం ప్రయత్నించండి
- న్యాయం పేదల పక్షాన నిలవాలి - ఐఏఎల్ మహాసభలో జస్టిస్ - చంద్రకుమార్




**ఖమ్మం సిటీ , ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి:** పాలక వర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరిస్తూ ఛండీఘడ్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలు సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మంజిల్లా –తొమ్మిదవ మహాసభ శనివారం మేకల భాస్కర్రావు ప్రాంగణం (డిపిఆర్సి) లో జరిగింది. పెమ్మసాని పట్టాభి, ఉదయ్ భాస్కర్ –అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్లో ఉండటం శ్రేయస్కారం కాదని త్వరితగతిన తీర్పులు రావడం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వారికి మేలు జరుగుతుందన్నారు. దాదాపు 50 శాతం కేసులు అనవసరమైనవిగా ఉంటున్నాయని ఇది బాధాకరమన్నారు. ప్రభుత్వాలు –అనవసర వ్యాజ్యాలకు పోయి సమయం, ప్రజా ధనం వృథా చేస్తున్నాయన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి రూ. 20 వేల –ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రూ. 10 లక్షలు ప్రభత్వం ఖర్చు పెడుతుందని కానీ ట్రిబ్యూనల్స్ తీర్పును –అంగీకరించడం లేదని ఇటువంటి ఉదహారణలు అనేకం ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం సాగుతుందని న్యాయ వ్యవస్థకు సంబంధించిన అనేక చట్టాలను చర్చ లేకుండానే ఆమోదిస్తున్నారని న్యాయ మూర్తుల ఎంపికకు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం అటువంటిదేనని, న్యాయ ప్రమేయం లేకుండా ప్రధాని మంత్రి –వర్గ సభ్యుడు, విపక్ష నేతతో కూడిన న్యాయమూర్తులను ఎంపిక చేయడం సమాంజసం కాదన్నారు. దేశంలో పెరిగిన జనాభాకు – అనుగుణంగా న్యాయస్థానాలు, సిబ్బంది పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రకుమార్ సూచించారు. కేంద్ర బడ్జెట్లో న్యాయశాఖకు కేటాయింపులు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని తెలిపారు. పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యులుగా, గవర్నర్లుగా నియమించబడటం ద్వారా తీర్పులలో అనుమానానికి తావిచ్చినట్లవుతుందన్నారు. న్యాయవాదులు బాధితుల పక్కన – నిలవాలన్న చంద్రకుమార్, నిజాయితీ, నిబద్దత న్యాయవాద వృత్తికి ప్రధానమైనవన్నారు. సంపన్న వర్గాలు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న పట్టించుకోని పాలకులు రైతు తీసుకున్న అప్పు చెల్లించకపోతే ఇల్లు, పొలం జప్తు చేస్తున్నారని ఇది –వేల కోట్ల అప్పు తీసుకున్న వారికి ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నించారు. వేమన పద్యాన్ని ఉదహరించిన చంద్రకుమార్ –ఉన్నత స్థానాల్లో ఉన్న వారు కాసులకో, రాజకీయ ఒత్తిళ్లకో గురికావడం వల్లనే ఈ పరిస్థితి చోటు చేసుకుంటుందన్నారు. పాలక –వర్గాలు సక్రమంగా పనిచేయాలంటే ఎన్నికల్లో ప్రలోభాలను నిలువరించాలి. అందుకు నిజాయితీ గల ఎన్నికల కమిషన్ ఉండాలన్నారు. చట్టాల మార్పు సామాన్యులకే సానుకూలత ఇవ్వాలి కానీ మారుతున్న చట్టాలు గుదిబండలుగా –మారుతున్నాయన్నారు. రూ.14 లక్షల కోట్లు ఎగవేత దారులకు లేని చట్టం లక్ష అప్పు తీసుకున్న రైతుకు వర్తింపజేయడం ఎంత వరకు సమాంజనం అన్న ప్రశ్నకు ఊతం కావాలి. న్యాయవాద సంఘాలు, ముఖ్యంగా ఐఏఎల్ లాంటి సంస్థలు మరింత ాబాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రకుమార్ సూచించారు. జూనియర్ న్యాయవాదులు జాలి, దయ, కరుణ, పేదల పట్ల ఆపేక్ష, పట్టుదల, తపనతో పనిచేయాలని వాదనలు వినాలని, మనసుతో చదవాలని, సీనియర్లను, న్యాయమూర్తులను –గౌరవించాలన్నారు. కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ వృత్తి సమస్యలపై – మాట్లాడారు. జూనియర్ న్యాయవాదులకు సూచనలు అందజేశారు. మహాసభకు ముందు ఐఏఎల్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు ఆవిష్కరించగా మేకల భాస్కర్ చిత్ర పటానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఐఏఎల్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరి ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించగా ఈ మహాసభలలో దుస్సా జనార్ధన్, శ్రీనివాస్, మాధవరావు, అమర్చంద్, లతీఫ్, శివరామకృష్ణ, నవీన్, రామాంజనేయులు, కొల్లికొండ శరత్బాబు, రంజిత్ కుమార్, వెంకటగుప్తా, కాటమనేని రమేష్, రమేష్ కుమార్ మక్కడ్, మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

## అరుణోదయ కళాకారుల చే ప్రచారం



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో మార్చి 3 న పెవిలియర్ గ్రౌండ్లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ, ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా ఈరోజు పిండిప్రోలు సంతలో అరుణోదయ కళాకారులచే ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు పునుగుజ్జు వెంకటస్వామి, అరుణోదయ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ ఆరంపల వెంకన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిమ్మి డి హనుమంతరావు, అరుణోదయ సాంస్కృతిక సమైక్య కళాకారులు కత్తుల మల్లయ్య, రాయిండ్ల చిరంజీవి, కత్తుల బిక్షం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎల్ అధ్యక్షుడుగా షేక్ లతీఫ్

**ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి**



ఐఏఎల్ 9వ మహసభ లో ఖమ్మం జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. వారిలో ఐఏఎల్ అధ్యక్షుడు గా షేక్. లతీఫ్, ప్రధాన కార్యదర్శి గా ఓరుగంటి శేషగిరిరావు, కార్యదర్శులు గా టి. వెంకట్రావు, అరుణ, మేకల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు గా కె.ఉమామహేశ్వరరావు , ఇమామ్ వలి, కె.రమేష్ కోశాధికారి గా శరత్ బాబు, మహిళా కార్యదర్శి షేక్. నస్రీన్, ప్రింట్ మీడియా కార్యదర్శిగా జి.వి.లక్ష్మీ నారాయణ, గౌరవ సభ్యులుగా పారుపల్లి అమర్చంద్ను ఎన్నుకున్నారు.

# దేశానికి అన్నం పెట్టే రైతులపై కాల్పులు

## కాల్పులకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ, కార్మిక సంఘం కెవిపిఎస్, సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ లో రైతులపై కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగరేకుల నరసయ్య, బింగి రమేష్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతులపై మోడీ ప్రభుత్వం కాల్పులు జరపటం అన్యాయమని రైతులకు గిట్టుబాటు ధర కావాలని రైతుల సమస్యలు పరిష్కరించాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని కావున నిరసనగా ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతులపై కాల్పులు జరిపి ఒకరు మృతికి కారణమైన బిజెపి ప్రభుత్వం చర్యలను ఖండించాలని కోరుతూ మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి రైతుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు నాగార్జున, సురేష్, రైతు సంఘం నాయకులు దొండేటి నిర్మల్ రావు, కొమ్ము నాగేశ్వరరావు, అల్లి యశోద, వశ పొంగు వీరన్న, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన



**చింతకాని ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి చొరవతో బీసీ కాలనీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి మంజూరైన సిసి రోడ్లకు బూర పరుశు రాం ఇంటి నుండి చంద్రకాని లక్ష్మయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కోవూరు పూర్ణయ్య,ఎండిఓ రామయ్య, చిన్నమండవ ఎంపీటీసీ నారపోగు యాకోబు.ఈ కార్యక్రమంలో సీతంపేట పంచాయతీ కార్యదర్శి రాజేష్, మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు,ఆళ్ల రవీందర్, మాజీ వార్డ్ మెంబర్ షేక్ హుస్సేన్, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల సుధాకర్,వేగ్గళం పాండురంగాచారి,జాల శ్రీను, కప్పల పాండు,బూర బ్రహ్మం ,బూర వెంకటరావు, జాల రమేష్,సారిక బాబురావు,ఆవుల లింగయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, బూర పరుశురాం,కంచర్ల వీరబాబు, చంద్రకాని నాగరాజు మరియు గ్రామ స్తులు పాల్గొన్నారు.

## శివభక్తుడిని వరించిన డైరెక్టర్ పదవి

### నీలాద్రి దేవస్థానం డైరెక్టర్ గా దగ్గుల నాగిరెడ్డి

తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):



నీలాద్రి దేవస్థానం ఆలయ కమిటీ డైరెక్టర్ గా తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డిని నియమించినట్లు సమాచారం. ఈ మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ నేడో, రేపో అధికారికంగా నియామకపు ఉత్తర్వులు విడుదల చేయనున్నారు. దగ్గుల నాగిరెడ్డి తొలి నుండి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తల్లాడలో ప్రచారంలో భాగంగా తన సొంతంగా ఆర్థికంగా అండగా ఉండి విస్తృతంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే గెలుపులో తల్లాడ మండలం నుండి కీలక భూమిక పోషించారు. నిత్యం భక్తిపరుడుగా ఉండే నాగిరెడ్డి రాజకీయాల్లో కూడా తనదైన శైలిలో ఎమ్మెల్యే మట్టా గెలుపు కోసం పనిచేశారు. దీన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఆయనను నీలాద్రి ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. రేపో, మాపో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. శివ భక్తుడికి ఈ పదవి రావడంతో అరుదైన గౌరవం దక్కనుంది.

## మల్లవరంలో శివుని విగ్రహాన్ని ప్రారంభించిన ఎస్సై కొండలరావు

తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి న్యూస్):



మండలంలోని మల్లవరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కృష్ణయ్య ఇటీవలమృతి చెందారు. శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా స్మశాన వాటికలో కటికి మహాలక్ష్మి వారి కుమారుడు కటికి కృష్ణయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివుని విగ్రహం ఏర్పాటు చేశారు.ఈ విగ్రహాన్ని తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి .కొండలరావు, ఎంపిఓ మరియు మల్లవరం ప్రత్యేక అధికారి కొండపల్లి శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, మాజీ వార్డు సభ్యులు తోట కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, చెరుకూరు వెంకటేశ్వర్లు, కటిక శ్రీనివాసరావు, గాదె శేషయ్య, దుగ్గిదేవర రవీంద్ర, ధనకొండ నరసింహారావు, వారి కుటుంబ సభ్యులు విగ్రహ దాత ఎర్రి రాంబాబు దంపతులు పాల్గొన్నారు.

## చింతకాని గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

చింతకాని, ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి



ఈరోజు చింతకాని మండల కేంద్రంలో..మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్కగారి ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో.. చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, చింతకాని సెక్రటరీ %ంని% సైదులు,చింతకాని గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో...జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, చింతకాని మండల హెడ్ క్వార్టర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్,ఎస్కే ఖాసీం బూత్ ఎన్రోల్మెంట్ బండి సైదేశ్వర రావు, దేశబోయిన బాబు,మడిపల్లి శ్రీనివాసరావు, వంగూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్లచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో
# సన్నిధిలో ప్రసాద్ రెడ్డి దంపతుల పూజలు

### 108 జంటల నడుమ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుక





కూసుమంచి ఫిబ్రవరి24 ప్రజాజ్యోతి

శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు శనివారం హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం సందర్భంగా 108 జంటల నడుమ ప్రసాద్ రెడ్డి దంపతులు విశేష పూజలు గావించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టే. గురవయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, మాజీ ఎం పి పి జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, సుధాకర్ రెడ్డి, మొక్క ఉపేందర్, లింగా రెడ్డి, చాట్ల సత్యనారాయణ, భీష్మాచారి, జనార్దన్ గౌడ్, కొండ మైపాల్, కత్తి వెంకన్న, అయిత గాని రాంగోపాల్, అయిత గాని నాగేశ్వరరావు, అయితే గాని రంగయ్య, అంబాల అంజయ్య, బాల బోయిన గోపయ్య, గోపి రవి, గోపి సింహాద్రి, గోపి నాగరాజు, అయిత గాని నాగరాజు, కత్తి ఉపేందర్, జీళ్ళచేర్వు గ్రామ శాఖ కమిటీ సభ్యులు, దేవస్థానం చైర్మన్ వీరబాబు, వెంకటేశ్వర స్వామి ఆలయ అధికారి నారాయణాచార్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి అర్చకులు, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. సల్లంగా చూడండి.సమ్మక్క, సారక్కా నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు.

# క్రీడా పోటీలతో ఐకమత్యం

### - పొంగులేటి ప్రసాద్ రెడ్డి - పీఎస్ఆర్ క్రికెట్ పోటీల సందర్శన



ఖమ్మం రూరల్:ఫిబ్రవరి24, ప్రజాజ్యోతి

క్రీడా పోటీల ద్వారా యువకుల్లో ఐకమత్యం పెంపొందుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కరుణగిరి సమీపంలోని మైదానంలో కొనసాగుతున్న పీ ఎస్ ఆర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు సరదాగా బ్యాటింగ్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. చక్కటి స్నేహపూర్వ వాతావరణం లో టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఏనుగు మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ అంటే ఎంతో క్రేజ్ ఉంటుందని, అందులో ప్రతిభ చాటి ఎందరో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని తెలిపారు. గెలుపోటములను పట్టించుకోకుండా.. క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. వ్యయప్రయాసలకోర్చి.. విజయ వంతంగా టోర్నీ నిర్వహించడం.. అభినందనీయం అని అన్నారు.

**సంగమేశ్వరుని సందర్శించి..మారెమ్మకు మొక్కి..**

కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు తీర్థాలలోని సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆకేరు, బుగ్గేరు, మున్నేరు ల సంగమ ప్రాంతమైన తీర్థాల స్థల ప్రాశస్త్యం ఎంతో గొప్పదని అన్నారు. అనంతరం రెడ్డిపల్లి లోని మారెమ్మతల్లి దేవస్థానాన్ని సందర్శించి..అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు..ఆరేకోడు గ్రామంలో సిలివేరు బాబు కుమారుడి జంటను, లక్ష్మీ బృందావన కాలనీలో ఓ జంటను ఆశీర్వదించారు.

**మద్ది మల్లారెడ్డి ఇంట తేనీటి విందు..**

గోల్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి నివాసానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. తేనీటి విందు స్వీకరించి అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, బైరి హరనాథ బాబు, నాయకులు మద్ది వీరారెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, చాగంటి రవీందర్ రెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కూర్మా రావు, ధరావత్ బాబు, మందడపు వెంకన్న, గుడిసెట్టి వెంకన్న, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.



# కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) కు చట్టబద్ధత కల్పించాలి

### రైతులపై కాల్పులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి
ఢిల్లీలో కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి.) చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ రైతులు ఆందోళన చేస్తుంటే వారిపై కాల్పులు జరపటం సిగ్గుచేటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపైన మోడీ సర్కార్ దమనకాండకు వ్యతిరేకంగా ఈరోజు శనివారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ సెంటర్‌లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు కనీస మద్దతు ధర, పంట మార్పిడి వ్యర్థాల దహనం అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్చలు జరిపి చట్టం తేవాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే కవ్వింపు చర్యలకు పాల్పడి రైతులపైన కాల్పులు జరిపి ఒక యువ రైతును పొట్టన పెట్టుకున్నదని, ఇదేనా రామ రాజ్యం అని విమర్శించారు. రైతులపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగించడం సిగ్గుచేటని విమర్శించారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర వివక్షతను ఎదుర్కొంటుందని, కేంద్రం చూపు మాత్రం కార్పొరేట్ సంస్థలవైపు ఉన్నదని అన్నారు. దేశంలో కోట్లాది మంది భారతీయులకు ఆహార భద్రత, జీవనోపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగం చాలాకాలంగా



నష్టపోతున్నదని, అలాంటి వ్యవసాయ రంగానికి చేయూత నందించాల్సిన మోడీ సర్కార్ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించటం రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో వ్యవసాయ సంక్షోభం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ, టి.విష్ణువర్ధన్, పి.రమ్య, ఆర్.ప్రకాష్, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జిల్లా నాయకులు నర్రా రమేష్, పగడాల నాగేశ్వరరావు, చింతల రమేష్, సదానందం, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ప్రవీణ్, గాలి అంజయ్య, బీబీ, ఉపేందర్ నాయక్, కృష్ణ, సిహెచ్.వీరభద్రం, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం కార్పోరేషన్, ఫిబ్రవరి 24 : ప్రజాజ్యోతి
'మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం' అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్ ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో 'నేను సైతం' అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ రూ.20వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ.. తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి

# నేను సైతం

**ప్రభుత్వానికి ఆర్థిక సాయంగా రూ. 20వేల పింఛన్ ను ప్రకటించిన రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్**

**- జాఫర్ ను అభినందించి సత్కరించిన ఖమ్మం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు**

ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు. రిటైర్డ్ కానిస్టేబుల్ జాఫర్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు : 78 ఏండ్ల వయసులో కూడా తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ మొత్తాన్ని మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సాయంగా అందిస్తున్న గులాం జాఫర్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులందరూ శాలువతో సత్కరించి అభినందించారు.

# రైతుమృతికి కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలి

కారేపల్లి,ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి:
రైతుల సమస్యలు పరిష్కరించాలని పంజాబీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై మోడీ ప్రభుత్వం జరిపిన కాల్పుల కారణంగానే యువరైతు మరణించాడని దానికి పూర్తి బాధ్యత వహించాల్సింది మోడీ ప్రభుత్వమేనని మోడీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ



దిష్టిబొమ్మను సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ నిరసన సభకు వజ్జా రా మారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర లు మాట్లాడుతూ గతంలో సంవత్సరం పైగా అన్నదాతలు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు నిర్వహించగా రైతులకు క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తామని హామీ ఇచ్చి, కనీస మద్దతు ధర చట్టాన్ని చేయకపో పోయి మాట తప్పిన ఫలితంగానే నేడు మరల ఉద్యమం జరుగుతున్నదని, ఈ ఉద్యమాన్ని చర్చల ద్వారా గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని బలవంతం చేయాల్సిన ప్రభుత్వం శత్రువులపై దాడి జరిపినట్లుగా డ్రోన్లతో దాడులు, పొగ బాంబులు, భారీ కేడ్లు మొదలైన వాటిని ప్రయోగించి అన్నదాతల చావుకు కారణమవుతున్నదని నిత్యం రాముని కొలిచే మోడీ రైతులపై నిర్బంధానికి పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు. చనిపోయిన రైతుకి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, అప్పులు రద్దు చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలారి దేవ ప్రకాష్, హామాలి యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు, సంపత్, రాయుడు, తిరుపతయ్య, బాబు, రాజు, చింతల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి కూసుమంచి మండల ఎంపిపి. బానోత్ శ్రీనివాస్ రూ.5 లక్షల విరాళం

కూసుమంచి ఫిబ్రవరి24 ప్రజా జ్యోతి



కూసుమంచి మండలంలోని గోరిలపాడు తండాలో నిర్మిస్తున్న రామాలయానికి అదే గ్రామానికి చెందిన కూసుమంచి మండల ఎంపిపి బానోత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబ సమేతంగా రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తం నగదును ఒకేసారి గ్రామ పెద్దల సమక్షంలో శనివారం ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బానోతు బాసు నాయక్,గుగులోత్ బాబు నాయక్,గ్రామ పెద్దలు బానోత్ బాసు నాయక్,బానోత్ నాగులు నాయక్,బానోత్ చందా నాయక్,బానోత్ శంకర్,తేజావత్ శ్రీను,రాగు నాయక్,తేజావత్ రామకోటి,చిన బాబు,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ట్రస్టు నిర్వహించిన పరీక్షలలో జక్కేపల్లి విద్యార్థుల ప్రతిభ

కూసుమంచి ఫిబ్రవరి24 ప్రజాజ్యోతి



శ్రీ సత్యసాయి ట్రస్ట్ కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఉన్న అన్ని ఉన్నతపాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో రెండు మండలాల స్థాయిలో ఉన్నత పాఠశాల జక్కేపల్లికి చెందిన విద్యార్థులు వినీత, తులసిప్రియ, సుమప్రియ అనే విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వారికి సత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వారు నిన్న నేలకొండపల్లిలో బహుమతులు ప్రధానం చేశారు ఈ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది రవికుమార్, వెంకట నరసయ్య, ఉపేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, రామకోటి, అపరజిత, మంగీలాల్, ఉపేందర్ మరియు గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## స్ట్రా బెర్రీ పంట సాగు రైతులకు లాభదాయకం

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర**

కూసుమంచి ఫిబ్రవరి24 ప్రజాజ్యోతి
కూసుమంచి మండలంలోని కేశవపురం గ్రామంలో స్ట్రాబెరీ గోల్డెన్ బెర్రీ సాగు చేస్తున్నటువంటి మందపల్లి నాగరాజు అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయ్ చంద్ర స్ట్రాబెరీ సాగులో పలు విషయాలను రైతుతో చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ తాను విత్తనాలను లంబసింగి నుండి తెచ్చుకున్నారని స్ట్రాబెరీ సాగు మన వాతావరణంలో కొత్త పంట కావడంతో ఏ విధంగా వస్తుందో పరిశీలించడానికి తాను షేడ్ నెట్ లో ఈ రెండు రకాల పంటలను సాగు చేస్తున్నానని తెలిపారు. స్ట్రాబెరీ మొక్క వేసిన 45 రోజుల నుండి కాపుకు వస్తుందని స్ట్రాబెరీ సాగు చాలా లాభదాయకంగా ఉందని రైతు తెలిపారు. స్ట్రాబెరీ లను నేరుగా మార్కెట్లో అమ్మ వచ్చని లేదా స్ట్రాబెరీ లతో జామ్ తయారు చేసి కూడా అమ్మినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రవీందర్ సాయిరాం వంశీకృష్ణ పాల్గొన్నారు.



## చెరువు సొసైటీ సభ్యత్వాల తొలగింపుపై తహశీల్దార్‌కు వినతి

కారేపల్లి, ఫిబ్రవరి24, ప్రజజ్యోతి



ఏళ్ల తరబడి చెరువు సొసైటీలో సభ్యులుగా కొనసాగుతున్న తమను అక్రమంగా తొలగించారని పేర్కొంటూ, సొసైటీ చెరువులో ఉన్న సభ్యత్వాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సింగరేణి మండల తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు గేటు కారేపల్లి, రామకృష్ణాపురం, మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి పెద్ద చెరువు, ఇతర కుంటలలో మత్స్యకారులు ఏళ్ల తరబడి సొసైటీలో ఏర్పాటు చేసుకొని చెరువులను జీవనాధారంగా బ్రతుకుతున్నామని, ఈ క్రమంలో సుమారు నాలుగేళ్లుగా తమను సభ్యులుగా అంగీకరించడం లేదని సొసైటీకి చెందిన మత్స్యకారులు పలు దఫాల్లో అధికారులకు వినతిపత్రం అందజేశామన్నరు. దీ ని పైన స్పందించిన ఏ డి ఏ ఆంజనేయస్వామి ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని గతంలో హామీ ఇచ్చారని, ఈ హామీ మేరకు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, కారేపల్లి మత్స్యకారులు తురక నారాయణ, తురక కోటేశ్వరరావు, రవి, పేర్ని వెంకటేశ్వర్లు, పిట్టల సత్యనారాయణ, రెడ్డబోయిన కొండయ్య, రెడ్డెబోయిన చిన్న వెంకన్న, రెడ్డెబోయిన పెద్ద వెంకన్న, రెడ్డెబోయిన సత్యనారాయణ, అడప వీరయ్య, ఎల్లబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలలో పతకాలు సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్థినులు



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 24, ప్రజాజ్యోతి**

యోగ ప్రచార సమితి తెలంగాణ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి యోగ పతకాలు సాధించారు. ఈ పోటీలలో ఇంజనీరింగ్ విద్యార్థినులు న్యాయనిర్ణేత మరియు యోగ గురువు శ్రీ కోదండరామ్ మరియు యోగ గురువు శ్రీ బోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలు ఆసనాలు ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యోగా ద్వారా శరీరాన్ని స్ట్రెచుల్గా ఉంచుకోవచ్చని, మనస్సును రిలాక్స్ చేయడంతో పాటు కంటి నిండా నిద్రపోవటానికి యోగా సాయం చేస్తుంది అన్నారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా ఎముకల ఆర్యోగ్యాన్ని పెంచుకోవడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చున్నారు. యోగాలో ప్రతిభ కనపర్చిన విద్యార్థునులకు పతకాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ ఝాన్సీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే...పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు

**-బొర్రా మన్విత్ కు ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందచేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**

**-వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి పరిశీలించిన ఎమ్మెల్యే.**





**సత్తుపల్లి :** పిల్లలలో అద్భుత ప్రతిభాపాటవాలు ఉంటాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాటిని గుర్తించి ప్రోత్సహిస్తే బొర్రా మన్విత్ మాదిరిగా అద్భుతమైన ఫలితాలను సాధించి రికార్డులు సృష్టిస్తారని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం లోని విశ్వశాంతి విద్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వర్కింగ్ మోడల్స్,ప్రాజెక్టు లను అన్నీ స్టాల్స్ తిరిగి విద్యార్థులతో మాట్లాడుతూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల వేమన శతకంలో పద్య ధారణ అవధానం చేసిన బొర్రా మన్విత్ ను అవధానం లోని పలు అంశాలను అడిగి ప్రత్యక్షంగా పరిశీలించారు. మన్విత్ అసాధారణ ప్రతిభను తిలకించి ఆశ్చర్య పోయారు. ఇలాంటి బాల మేధావులు అరుదుగా ఉంటారు. ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, విశ్వశాంతి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును మన్విత్ కు అందచేసారు. సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ,ఆసక్తి కలిగించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎన్నో అవకాశాలు మీ ముందు ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటు చదువుకోవాలని సూచించారు. ఫస్ట్ ర్యాంకు ఒకరికే వస్తుంది. అంతమాత్రాన మిగిలిన వారు నిరుత్సాహ పడాల్సిన పనిలేదు. ర్యాంకుల కన్నా మన లక్ష్య సాధనే ముఖ్యమని పిల్లలను ఉద్దేశించి అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వర రావు మాట్లాడుతూ.... విద్యార్థులలో సృజనాత్మకతను, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు , సమాజంలో సమస్యలకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. పాఠశాల చిన్నారుల కూచిపూడి నాట్య ప్రదర్శన అలరించింది. వివిధ అంశాలలో మెడల్స్ సాధించిన వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.మధుసూదన రాజు, యజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్

**రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కే.వి కృష్ణారావు**

**ఖమ్మం సిటీ,ఫిబ్రవరి24.ప్రజాజ్యోతి**

బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని డాక్టర్ కే వి.కృష్ణారావు తెలిపారు శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి డాక్టర్ సి.రాజ సార్ ,,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్ ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజకలి,తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు అమనగంటి సిద్దేశ్వర్‌లి,సతీష్, అశోక్, దనుంజయ్ ,విజయ్ కుమార్, ప్రభాకర్ లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ బహుజన సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి లో చెప్పులు కుట్టే నిరుపేద



కుటుంబంలో జన్మించారు. ఆధ్యాత్మిక గురువుగా, బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా,తన కళం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని,భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు.

## మాస్ లైన్ మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గోడపత్రిక ఆవిష్కరణ**

**కారేపల్లి,ఫిబ్రవరి 24,ప్రజాజ్యోతి:**

మూడు విప్లవ పార్టీల ఐక్యత సభలను విజయవంతం చేయాలని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ గ్రామ కార్యదర్శి రావుల నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని మాదారంలో శనివారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మార్చి నెలలో జరిగే మూడు పార్టీల ఐక్యత మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. దేశంలో ప్రజల వారి మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే,పాషిజం ప్రజలను విభజించి శ్రామిక వర్గాల మధ్య చిచ్చు పెడుతూ వైషమ్యాలు పెంచుత్తుందని అన్నారు. మూడు విప్లవ పార్టీలు ఒకే తాటి పైకి వచ్చి మాస్ లైన్ గా ఏర్పడడం విప్లవొద్యమంలో ఒక మైలురాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోయిల శ్రీనివాసరావు,వేములపల్లి వీరన్న,గ్రామ నాయకులు ముక్తి నాగేశ్వరరావు,కోయిల ఉపేందర్, కోయిల ఎంకన్న,హమాలీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

